విద్యార్థుల అటెండెన్స్ రిజిష్టర్‌ను పరిశీలిస్తున్న డీఈవో రామారావు

విద్యార్థుల హాజరు శాతం పెంచాలి : డీఈవో

గంగారం, జూలై 2: ప్రభుత్వ పాఠశాలల్లో విదార్థుల హాజరు శాతాన్ని పెంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మండలంలోని వెంకమ్మ గుంపు, కృష్ణానగర్, యాపవారిగుంపు, కేజీబీవీ పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిష్టర్లను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అమ్మ ఆదర్శ పాఠశాల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మండల కేంద్రంలోని కేజీబీవీని సందర్శించారు. పదో తరగతి విద్యార్థులకు ఇంగ్లిష్, హిందీ టీచర్లు లేరని హెఎం సుజాత విద్యాశాఖ అధికారికి తెలియజేయగా త్వరలోనే టీచర్లను నియమిస్తామని పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి, ఉపాధ్యాయులు, సీఆర్పీ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

నా భూమికి హద్దులు ఏర్పాటు చేయాలి

రిటైర్డ్ ఆర్మీ జవాన్ మధుసూదన్

పట్టా చూపుతున్న మధుసూదన్

ఇనుగుర్తి, జూలై 2: మండలంలోని ఇనుగుర్తిలో ప్రభుత్వం ఇచ్చిన భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని రిటైర్డ్ ఆర్మీ జవాన్ శీలం మధుసూదన్ అధికారులను కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2007లో 292 సర్వే నంబర్‌లో నాటి ప్రభుత్వం తనకు 5ఎకరాల భూమి ఇవ్వగా సాగు చేస్తుకుంటున్నట్లు తెలిపారు. ఈ భూమిని గ్రామానికి చెందిన చంద్రయ్యకు అధికారులు పట్టా చేశారని, ఆయా అధికారులపై చర్యలు తీసుకొని, తన భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు.

నేడు మండల సర్వ సభ్య సమావేశం

నర్సింహులపేట, జూలై 2: ఈ నెల 3న ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ టేకుల సుశీల అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీను తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీ ఐదేళ్ల కాలం ముగుస్తుండడంతో చివరి సర్వసభ్య సమావేశమైనందున అన్ని గ్రామాల ఎంపీటీసీలు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలని తెలిపారు. ఎంపీటీసీలకు సన్మానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

'భగీరథ' పైపులైన్ లీకేజీ

నర్సింహులపేట, జూలై 2: మిషన్ భగీరథ పైపులైన్ లీకై నీరు కలుషితమవుతున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పెద్దనాగారం స్టేజీ గ్రామ పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారి పక్కన పెద్ద నాగారం వెళ్లే దారి వద్ద భగీరథ పైపు లైన్ లీకైంది. 10 రోజులు గడుస్తున్నా సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడం లేదని గ్రామస్తులు అంటున్నారు. రోడ్డు బురదగా మారి వాహనాల రాకపోకలతో పాదచారులపై పడుతోందని, అధికారులు వెంటనే స్పందించి సరిచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికే 'మన ఊరు-మన ఎమ్మెల్యే'

పెద్దవంగర, జూలై 2: గ్రామాల్లో సమస్యలను పరిష్కరించేందుకే 'మన ఊరు-మన ఎమ్మెల్యే' కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని ఉప్పరగూడెం, అవుతాపురం, లొట్లబండ తండా, చిట్యాల గ్రామాల్లో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఉప్పరగూడెంలో రూ.10లక్షల ఎంపీటీసీ నిధులతో నిర్మించిన గ్రంథాలయం, లొట్లబండ తండాలో రూ.22లక్షల ఈజీఎస్ నిధులతో గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. చిట్యాల ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మౌలిక వసతులను అడిగి తెలుసుకొని, బాలికలకు టాయిలెట్స్ వసతి కల్పించాలని, 6, 7 తరగతులకు రెండు అదనపు గదులను మంజూరు చేయాలని కోరడంతో సానుకూలంగా స్పందించారు. ఎంపీపీ సబిత, జడ్పీటీసీ జ్యోతిర్మయి, తహసీల్దార్ మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్, వైస్ ఎంపీపీ కల్పనయాదవ్, ఎంపీటీసీలు సౌజన్య, విజయ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేశ్ పాల్గొన్నారు.

ఉప్పరగూడెంలో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, the undersigned **ARABUNNISA HUSAIN, W/o. MOHAMMED KHAJA PASHA,** of my name as **ARAB UNNISA** have Changed my name to **ARABUNNISA HUSAIN,** R/o. H.No. 14-7-124, Opp: Zam Zam Masjid, Nizampura, Warangal, T.S.-506002, India.
NTW-00

CHANGE OF NAME

I, **AMEENA BEGUM, D/o. MD. THAJUDDIN,** R/o. H.No. 3-9-163, Reddy Colony, Hanamkonda. From know on wards, I will be called as **AMINA FIRDOUS, D/o. MD. THAJUDDIN,** Hanamkonda.

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755

CHANGE OF NAME

I, **REENA BEGUM, D/o. MD. THAJUDDIN,** R/o. H.No. 3-9-163, Reddy Colony, Hanamkonda. From know on wards, I will be called as **ANISA FATIMA, D/o. MD. THAJUDDIN,** Hanamkonda.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

హామీలన్నీ నెరవేరుస్తాం..

■ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ■ సీతారామ ప్రాజెక్ట్ పనుల పరిశీలన

డోర్నకల్, జూలై 2: రైతులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డోర్నకల్ మున్నేరువాగుపై నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు అక్వడక్ట్ పనులు, కన్నెగుండ్ల వద్ద సీతారామ ప్రాజెక్టు కాల్వ పనులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రూనాయక్, అధికారులతో కలిసి మంత్రి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్నకల్ ప్రాంతానికి గోదావరి నీటిని తీసుకొచ్చేందుకు గత ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు చేపట్టిందని తెలిపారు. నాడు దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డి రాజీవ్ సాగర్, ఇందిరసాగర్ పేరుతో జలయజ్ఞంలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన ప్రాజెక్టులో భాగంగా రీ డిజైన్ పేరుతో ఈపీసీలో రూ.2800 కోట్ల వ్యయంతో సుమారు 2లక్షల 75వేల ఎకరాలకు సాగునీరు తీసుకురావాలని భావించారని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు 37 కిలోమీటర్ల వద్ద గ్రావిటీతో 38 నుంచి 42 టీఎంసీలు నీళ్లు సముద్రంలో కలుస్తోందన్నారు. సీతారామ ప్రాజెక్టు కెనాల్ ద్వారా పాలేరు చెరువుకు మళ్లిస్తామని పేర్కొన్నారు. 10టీఎంసీలతో రిజర్వాయర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఒకేసారి రూ.2లక్షల రుణమాఫీ కొద్ది రోజుల్లో చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వచ్చిన 90 రోజుల్లో 30వేల ఉద్యోగాలు ఇచ్చిందని, నిరుద్యోగ యువతకు అండగా ఉంటామన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఇంటర్నేషనల్ స్థాయిలో పాఠశాలను నిర్మిస్తామన్నారు. కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్‌డీవో అలివేలు, తహసీల్దార్ కృష్ణవేణి, ఇరిగేషన్ డీఈ భద్రూనాయక్, మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, కాంగ్రెస్ నాయకులు నూకల నరేశ్‌రెడ్డి, తాళ్లూరి హనుమ, బత్తుల శ్రీనివాస్‌యాదవ్, కాలా సమీర్ చంద్ జైన్, కాసం శేఖర్, ఫరీద్, మున్నా పాల్గొన్నారు.

కాల్వ పనులను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ విప్ రాంచంద్రూనాయక్

బాలికపై లైంగికదాడి

తొర్రూరు, జూలై 2: బాలికపై లైంగికదాడికి పాల్పడిన ఘటన పట్టణంలో జరిగింది. దీంతో ఆ యువకుడిపై మంగళవారం కేసు నమోదైంది. ఎస్సై జగదీశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఓ వాటర్ ప్లాంటులో వాటర్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్న ఇనుగుర్తికి చెందిన పసునూరి రాము 13 ఏళ్ల బాలికను బెదిరించి జూన్ 29న లైంగికదాడికి పాల్పడ్డాడు. దీంతో బాలిక బాబాయి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు.

అవార్డులు అందుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి సభ్యులు

లయన్స్ క్లబ్ సేవా తరుణికి అవార్డులు

తొర్రూరు, జూలై 2: లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి 2023-24 సంవత్సరంలో అందించిన సేవలను గుర్తించి డిస్ట్రిక్ట్ 320ఎఫ్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్‌రావు అవార్డులను అందించారు. వరంగల్‌లోని ఓపెన్ మైండ్స్ బదిరుల స్కూల్‌లో అవార్డులను ప్రదానం చేశారు. సేవా తరుణికి డిస్ట్రిక్ట్ ఫస్ట్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు, ఫస్ట్ బెస్ట్ క్లబ్, ఫస్ట్ బెస్ట్ క్లబ్ బ్యానర్, ఫస్ట్ బెస్ట్ ఇన్ క్లబ్, ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్స్, ఫస్ట్ బెస్ట్ మజ్జిగ వితరణ, ఫస్ట్ బెస్ట్ ఇన్ యూత్, హంగర్ రిలీఫ్ బెస్ట్ సర్వర్ క్లబ్, సెకండ్ బెస్ట్ బతుకమ్మ, హంగర్ రిలీఫ్ బెస్ట్ సర్వీస్ డోనర్, సెకండ్ బెస్ట్ ఇన్ న్యూ వాయిస్, సెకండ్ బెస్ట్ డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంప్స్ అవార్డులను అధ్యక్షులు వజినపల్లి శైలజకు అందజేశారు. క్లబ్ సెక్రటరీ తుమ్మూరు శ్రీదేవిరెడ్డి సెకండ్ బెస్ట్ సెక్రటరీ అవార్డు, సెకండ్ బెస్ట్ రీజియన్ చైర్‌పర్సన్‌గా డాక్టర్ వి.శారద, సెకండ్ బెస్ట్ జోన్ చైర్‌పర్సన్‌గా డాక్టర్ ఎస్.నాగవాణి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి తాను చేసిన సర్వీస్, ప్రోగ్రామ్స్‌ను గుర్తించి అవార్డులు ప్రదానం చేసిన లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

విలువలతో కూడిన రాజకీయాలు చేయాలి

ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

ఎంపీపీని సత్కరిస్తున్న ఎమ్మెల్యే

కురవి, జూలై 2: రాజకీయాల్లో విలువలు పాటించాలని, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గుగులోత్ పద్మావతి అధ్యక్షతన మంగళవారం జరిగిన ఎంపీపీ, ఎంపీటీసీల వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీపీ దంపతులను సత్కరించారు. బీసీ గణన తర్వాత ఎంపీటీసీ, సర్పంచ్‌ల ఎన్నికలు ఉంటాయన్నారు. గ్రామాల్లో ఆలయాల నిర్మాణాలకు సాయం చేసేవారు పాఠశాలల అభివృద్ధికి సహాయ పడాలన్నారు. మొదటి జాబితాలోనే మంత్రి వర్గ విస్తరణలో తన పేరు ఉందని, సీఎం రేవంత్‌రెడ్డి సైతం అభినందనలు తెలిపారని పేర్కొన్నారు. విస్తరణ జాప్యం కావడంతో పోటీ పెరిగిందని, పదవులు వస్తాయి పోతాయని, ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమన్నారు. జడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ దొంగలి నర్సయ్య, ఎంపీడీవో వీరబాబు, తహసీల్దార్ సునీల్‌రెడ్డి, దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, బజ్జూరి పిచ్చిరెడ్డి, తోట లాలయ్య, అంబటి వీరభద్రం, కొర్ని రవీందర్‌రెడ్డి, నల్లు సుధాకర్‌రెడ్డి, ఎన్.రాజేందర్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

చిన్నగూడూరు : ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయడమే లక్ష్యమని డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రూనాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని జయ్యారంలోని ఉన్నత పాఠశాలలో రూ.13.50లక్షలతో కంప్యూటర్ గది నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. వనమహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్క నాటారు. రాజేందర్‌రెడ్డి బహూకరించిన నోట్‌పుస్తకాలను విద్యార్థులకు అందించారు. పాఠశాలలో రన్నింగ్ వాటర్, అదనపు వాష్‌రూంలు కావాలని ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కమలాకర్, మండల నాయకులు మురళీధర్‌రెడ్డి, రంగారెడ్డి, విజయ మోహన్‌రెడ్డి, భిక్షపతి, హెచ్ఎం ఉషశ్రీ ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

గూడూరు/కేసముద్రం, జూలై 2: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో కళావతి వైద్యులు, సిబ్బందికి సూచించారు. మంగళవారం మండలంలోని తీగలవేణి పీహెచ్‌సీని తనిఖీ చేశారు. దవాఖాన పరిసరాలు, గదులు, లోని రికార్డులు పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డాక్టర్ వోర రాంబాబు, డీపీహెచ్ఎన్‌వో మంగమ్మ, సిబ్బంది ఉదయశ్రీ, షానుబేగం, రమేష్, అమల, మనోహర్, వెంకటేశ్వర్లు, దాసు పాల్గొన్నారు. కేసముద్రం పీహెచ్‌సీని డీఎంఅండ్ హెచ్‌వో తనిఖీ చేశారు. ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించారు. వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లకు సూచనలు చేశారు. సిబ్బంది సమయ పాలన పాటిస్తు రోగులకు అందుబాటులో ఉండాలని సూచించారు. డీపీహెచ్ఎన్‌వో మంగమ్మ, డాక్టర్ నందకిషోర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

'రైతుభరోసా'పై అభిప్రాయాల సేకరణ

కేసముద్రం/ఇనుగుర్తి/నెల్లికుదురు, జూలై 2 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న రైతుభరోసా పథకంపై మంగళవారం కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు రైతువేదికల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక మహాజన సభల్లో రైతుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. 10 ఎకరాల వరకు రైతు భరోసా వర్తింపజేయాలని, వానకాలం ప్రారంభమైనందున వెంటనే పెట్టుబడి సాయం అందించాలని కోరారు. గుట్టలకు, రోడ్లకు కాకుండా సాగు చేస్తున్న భూములకు మాత్రమే ఇవ్వాలని కోరారు. కేసముద్రంలో ఎంపీపీ చంద్రమోహన్ , జడ్పీటీసీ శ్రీనాథ్‌రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ నాగేశ్వరరావు, డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ దుబ్బాకుల వెంకన్న, బాలూనాయక్, దస్రూనాయక్, కొమ్ము రాహుల్, ఆకుల సుధాకర్, ఏవో వెంకన్న, సహకార సంఘం సీఈవో మల్లారెడ్డి, ఇనుగుర్తిలో శ్రీరామగిరి సొసైటీ చైర్మన్ గుండ వెంకన్న, మరిపెడ వ్యవసాయ సంచాలకులు శోభన్‌బాబు, ఏవో రవీందర్‌రెడ్డి, శ్రీను, భోజ్యా, మొయినోద్దిన్, నర్సయ్య, దేవేందర్, శేఖర్, శంకర్, నెల్లికుదురు సొసైటీ చైర్మన్ కాసం లక్ష్మీచంద్రశేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ మాధవి, ఎంపీటీసీ వాణి, నెల్లికుదురు సొసైటీ చైర్మన్ కాసం లక్ష్మీచంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

తొర్రూరు, జూలై 2: సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ అన్నారు. పట్టణంలోని 6వ వార్డులో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, 6వ వార్డులో వార్డు ఇన్‌చార్జి ధరావత్ సోమన్నతో కలిసి మంగళవారం వార్డుల్లో సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాలను ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డితో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. దేవేందర్, తారాసింగ్, మంగళపల్లి యాకయ్య, రిటైర్డ్ సీఐ రామస్వామి, మాజీ వార్డు సభ్యులు మంగళపెల్లి రమేశ్, స్వామి, కృష్ణమూర్తి, మంగళపల్లి ప్రతాప్, వేర్పుల మహేశ్, డీ శ్రీనివాస్, యాకయ్య, బానోత్ ప్రవీణ్, త్యాగరాజు, చంద్రయ్య, వెంకన్న, సతీశ్, గణేశ్, అశోక్, సోమయ్య పాల్గొన్నారు.

వన మహోత్సవ లక్ష్యాలను పూర్తిచేయాలి

అదనపు కలెక్టర్ లెనిన్ వాత్సవ్ టొప్పో

బయ్యారం: జీపీలో రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

బయ్యారం, జూలై 2: వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ మత్సవ్ టొప్పో అన్నారు. మండలంలోని బయ్యారం, సంతులాల్ పోడ్‌తండా గ్రామపంచాయతీలను సోమవారం సందర్శించి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఆయన మాట్లాడుతూ వనమహోత్సవంలో గ్రామాల్లో మొక్కలు నాటడం జూలై నెలాఖరులోగా పూర్తిచేయాలన్నారు. వానకాలం ప్రారంభమైనందున గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని సూచించారు. ఉపాధి హామీ పనుల పర్యవేక్షణలో వెజిటేబుల్ పాండ్‌స్‌ను సందర్శించారు. జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, ఎంపీడీవో బీ శ్రీనివాసరావు, ఎంపీఓ రఘుపతిరెడ్డి, సెక్రటరీలు శ్రీధర్, రాంబాబు పాల్గొన్నారు.

చెట్లే మానవులకు జీవనాధారం

అదనపు కలెక్టర్ డేవిడ్

డోర్నకల్ : చెట్లే మానవులకు జీవనాధారమని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. మంగళవారం మండలంలోని తోడేళ్లగూడెంలో పల్లె ప్రకృతి వనంలో వన మహోత్సవం సందర్భంగా మొక్క నాటారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు నాటి భావి తరాల భవిష్యత్‌ను కాపాడాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీవో మీర్జా మున్వర్ భేగ్, జేపీఎస్‌లు రమణమూర్తి, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

ఊడి పడుతున్న మెడికల్ కళాశాల సీలింగ్

ఊడిపోతున్న మెడికల్ కళాశాల సీలింగ్

మహబూబాబాద్ రూరల్, జూలై 2 : పట్టణ శివారులోని మెడికల్ కళాశాల రెండో అంతస్తు సీలింగ్ ఊడి పడుతోందని విద్యార్థులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. మెడికల్ కళాశాల నిర్మించిన కాంట్రాక్టర్ నాణ్యత పాటించకపోవటం వల్లే సీలింగ్ ఊడి పడుతోందని, విద్యార్థులు, అధ్యాపకులపై పడే అవకాశం ఉందని తెలిపారు. ఎలాంటి ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

పండ్ల తోటల రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

నర్సింహులపేట, జూలై 2: పండ్ల తోటల పెంపకం కోసం ఇస్తున్న రాయితీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు డివిజన్ ఉద్యానశాఖాధికారి రాకేశ్ తెలిపారు. మంగళవారం మండలంలోని బొజ్జన్నపేట, భీమ్లాతండా, జయపురం గ్రామంలో రైతులు సాగుచేస్తున్న కూరగాయ పంటలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మామిడి, జామ, బొప్పాయి, అరటి, డ్రాగన్ ఫ్రూట్ సాగుకు 30శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. మిరప, కూరగాయాలు సాగుచేసే రైతులుకు మల్చింగ్ పేపర్‌కు 50శాతం రాయితీ, పండ్ల తోటలు, ఆయిల్‌పామ్‌లో వేసవిలో నీటి ఎద్దడి నివారణకు కుంటల నిర్మాణానికి 50శాతం రాయితీ, బిందు, తుంపర్ల సేద్యానికి ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, ఇతరులకు 80 శాతం రాయితీ ఇస్తున్నట్లు వివరించారు. రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్, పాస్ ఫొటోతో రైతు వేదికలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

వైద్యులు సమయపాలన పాటించాలి

డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష

డోర్నకల్/గార్ల/కురవి, జూలై 2: వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అంబరీష హెచ్చరించారు. మంగళవారం డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఆశ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గర్భిణులకు ఎనిమియా వ్యాధి రాకుండా ఐరన్, కాల్షియం మందులు అందించాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా వైద్య సిబ్బంది దోమలు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఉదయం 9 గంటలు నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని వైద్య సిబ్బందికి సూచించారు.

డోర్నకల్ : సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష

గార్ల మండలం ముల్కనూర్ పీహెచ్‌సీలో ఆశ డే కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష పాల్గొని మాట్లాడారు. కురవి మండలం బలపాల పీహెచ్‌సీని డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష తనిఖీ చేశారు. సీహెచ్‌వో డాక్టర్ కృష్ణార్జునరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, పీహెచ్‌సీ వైద్యాధికారి సద్విజ, సీహెచ్‌వో వీరబాబు, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్‌రెడ్డి, సీహెచ్‌వో సాక్కు బాయి, డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ స్రవంతి పాల్గొన్నారు.

గురుకులం నుంచి విద్యార్థి పరార్

దంతాలపల్లి, జూలై 2: మండల కేంద్రంలోని జ్యోతిబా పూలే బాలుర గురుకులం నుంచి ఓ విద్యార్థి పారిపోయాడు. నెల్లికుదురు మండలం నైనాలకు చెందిన గిరిశెట్టి సతీశ్ హాస్టల్‌లో ఉంటూ 8వ తరగతి చదువుతున్నాడు. మంగళవారం తెల్లవారుజామున హాస్టల్ గోడ దూకి పారిపోయాడు. ఉదయం ఈ విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సమచారం అందించారు. సాయంత్రం విద్యార్థి ఆచూకీ తెలియడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై ప్రిన్సిపాల్ శ్రీనివాస్ స్పందించారు. విద్యార్థికి హాస్టల్‌లో ఉండడం ఇష్టం లేక, కొన్ని రోజులుగా ఇంటికి వెళ్తానని మారాం చేస్తున్నాడని తెలిపారు. తాము తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చామని, కానీ వారు పాఠశాలలోనే ఉంచుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు. దీంతో విద్యార్థి ఇలా చేసినట్లు చెప్పారు.

ఐకేపీ వీవోఏల అధ్యక్షుడిగా నెహ్రూనాయక్

కేసముద్రం, జూలై 2: ఐకేపీలో పనిచేసే వీవోఏల సంఘం మండల అధ్యక్షుడిగా భూక్యా నెహ్రూనాయక్ ఎన్నికయ్యాడు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా రేసు రాధ, కోశాధికారిగా దొడ్డ అనసూర్య, ఉపాధ్యక్షుడిగా బానోత్ రమేశ్, సహాయ కార్యదర్శిలుగా సునిత, నీలం వెంకటేశ్వర్లు, ఎడ్ల రవి, లావణ్య, సుహాసిని, ముఖ్య సలహాదారులుగా పత్సాల సాంబయ్యను ఎన్నుకున్నారు. భాషామియా, సునీత, పద్మ, రామ్మూర్తి, స్వర్ణలత, శ్రీలత, సుశీల తదితరులు ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

బయ్యారం, జూలై 2: అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ